కథ

# సంగమం

**"నేనూ, మీ తమ్ముడు త్వరలో విడాకులు తీసుకోబోతున్నాం. మా ఇద్దరి కంటే పెద్దవారుగా ముఖ్యంగా నా శ్రేయోభిలాషిగా ఈ విషయం మీకు చెప్పడం నా ధర్మంగా భావిస్తున్నాను. ఇంకెవరికీ ఈ విషయం చెప్పనవసరం లేదు ఉంటాను.**

**-సంధ్య"**

టెలిగ్రామ్ లాంటి ఆ ఉత్తరం చూసేసరికి మాలతికి మతి పోయింది. తమ్ముడు ఉదయ్‌కి ఈ సంధ్యకి పెళ్లయి ఏడాదిన్నర అయింది. ఇంత తొందరలో ఇటువంటి ఉత్తరం వస్తుందనుకోలేదు.

''ఎవరిదగ్గరి నుంచమ్మా ఉత్తరం'' ఆడుకోవడానికి వెళ్లివచ్చిన పిల్లలు అడుగుతున్నారు.

''బెంగుళూరు నుండి అత్త రాసింది''

''ట్రైన్ కాకపోతే బస్ ఏదైనా పర్వాలేదు. నేను రేపే వెళ్లాలనుకుంటున్నాను. పిల్లల్ని కూడా తీసుకు వెడుదును. కానీ వాళ్ల ముందు ఇలాంటి విషయాలు మాట్లాడుకోవడం నాకు ఇష్టం లేదు.''

''ఛ...వాళ్లని చూడలేనని కాదు... సరే బట్టలు సర్దుకో రేపు బస్సు ఎక్కిస్తాను.''

''వాళ్లు ఈ ఊరు వస్తున్నారా?'' శ్రీదేవి ఆశగా అడిగింది.

''లేదు... ఏదో మాట్లాడాలి నన్నే రమ్మని రాసింది''. మాలతికి వెంటనే బెంగుళూరు వెళ్లి సంధ్యతో మాట్లాడాలని ఉంది. ''నేను ఊరికి వెళ్లి అత్తతో మాట్లాడి రెండు రోజుల్లో వచ్చేస్తాను. మీరు డాడీ దగ్గర బుద్ధిగా ఉండాలి'' అంది మాలతి.

సరే...పిల్లలు అయిష్టంగానే ఒప్పుకున్నారు.

ఆ రాత్రి తాను బెంళూరు వెడదామనుకున్న విషయం శ్రీధర్‌తో చెప్పింది మాలతి.

''ఇంత సడెన్‌గానా? ఎందుకు? మీ తమ్ముడు రమ్మని రాశాడా?''

''లేదు... మా మరదలు రాసింది. అదే నన్ను రమ్మని కాదు. వాళ్లిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నట్టున్నాయ్'' శ్రీధర్ ఆశ్చర్యపోయాడు. ''వాళ్లిద్దరి మధ్య గొడవలు అయితే నువ్వేం చేస్తావే? మీ అమ్మానాన్న గార్కి రాయి. పెద్దవాళ్లు వాళ్ని చూసుకుంటారు.''

''బాగుంది. సంధ్య తన సమస్య గురించి రాసింది నాకు. నేను వెళ్లి మాట్లాడితే బాగుంటుంది. అందరికీ ఈ విషయం తెలియడం తనకి ఇష్టం లేదు.''

''నువ్వు వెళ్లాలన్నా ట్రైన్ టిక్కెట్ ఇంత తొందరలో దొరకవద్దూ?''

★★★

''అదేమిటి... నేను వస్తున్నట్టు నీకెలా తెలుసు? అనవసరంగా ఆఫీసుకు లీవ్ పెట్టావా? ఎలాగోలా నేనే వచ్చేదాన్నిగా...'' బస్ స్టేషన్‌లో తన కోసం వచ్చిన సంధ్యతో అంది మాలతి.

''బాగుంది...మీరు నా కోసం హైదరాబాద్ నుండి వస్తే నేనీ మాత్రం ఆఫీసుకు సెలవు పెట్టి రాలేనా...''

''మీరు వస్తున్నట్టు అన్నయ్యగారు ఫోన్ చేశారు.''

ఛ...ఇక్కడకు వచ్చి ఎంత తొందరగా నిన్ను చూసి మాట్లాడాలనే కానీ ఫోన్ చెయ్యాలని ఆలోచించలేదు. చూశావా...నవ్వింది మాలతి.

''పర్వాలేదు లెండి... పదండి వెడదాం...

''ఏం జరిగింది సంధ్యా? నీ ఉత్తరం చూసి బాధ, ఆశ్చర్యం రెండూ కలిగాయి.'' ఆ మధ్యాహ్నం భోజనాలు చేసి తీరుబడిగా ఉన్నప్పుడు అడిగింది మాలతి.

''ఏముంది... మీ తమ్ముడికి పెళ్లయినా బ్రహ్మచారి వేషాలు పోలేదు. స్నేహితులు, పార్టీలు, పిక్నిక్‌లు అంటూ తిరుగుతారు.''

''అంటే వాడు తాగుతున్నాడా?''

''లేదు''

''నిన్ను తిడతాడా? కొడతాడా?''

సంధ్య మొహం ఎర్రబడింది. ''అంటే తిట్టడం, జుట్టుపట్టి ఈడ్చి తన్నడం ఇవే పెద్ద సమస్యలని మీరనుకుంటున్నారు.'' మాలతి నవ్వింది. ''లేదు...లేదు... కొడితే కనీసం గాయాలయ్యాయని పోలీస్ రిపోర్టు అయినా ఇవ్వవచ్చును. మానసికమైన గాయాలు ఎవరికీ తెలియవు. మనవాళ్లే మనని అర్థం చేసుకోరు. ఇంక కోర్టేం అర్థం చేసుకుంటుంది.'' వదినగారు తనను సపోర్టు చేస్తోందో, హేళన చేస్తోందో అర్థం కాలేదు సంధ్యకి.

ఆమె మొహం చూసి మాలతే అడిగింది. నేను వెటకారం చేస్తున్నాను అనుకుంటున్నావు కదు! ఆ ఆలోచనే నాలో ఉంటే ఇంత దూరం రాను. మా తమ్ముడు లేకుండా నీతో మాట్లాడేదాన్ని కాదు.

''పెళ్లయిన ఏడాదికే ఈ అమ్మాయి ఇలాంటి ఉత్తరం రాసిందేమిటి అనుకున్నారా?''

''నీ దగ్గర నుండి ఇలాంటి ఉత్తరం వస్తుందనుకున్నాను. కానీ ఇంత తొందరగా వస్తుందనుకోలేదు.''

''అదేమిటి?...'' సంధ్య ఆశ్చర్యపోయింది.

''మా తమ్ముడి మనస్తత్వం తెలుసు కాబట్టి''

''అంటే''

''వాడికి మొండితనం ఉన్నమాట నిజమే. కానీ నీ తెలివి, అందం, చదువు వీటితో వాడి మొండితనాన్ని జయిస్తావనుకున్నాను.

''ఎలా? ఆయన ఎక్కువగా ఇంట్లోనే ఉండరు. ఉన్న కాస్సేపు ఎప్పుడు బయటికి వెడదామా అన్నట్టే ఉంటాయి ఆ చూపులు.''

''ఎలా... నీకెలా తెలుసు... ఆ విషయం.''


''ఏం చెప్పినా పరధ్యానంగానే ఉంటారు. ఇంట్లోకి సరుకులు కావాలన్నా, ఏ అవసరాలు ఉన్నా అదో బాధ్యతగా చేస్తారు తప్ప సరదాగా చెయ్యరు.''

''పెళ్లయిన కొత్తలో ఇలాగే ఉండేవాడా?''

''లేదు...లేదు. అప్పుడు మాకు పనిమనిషి దొరకలేదు. ఇద్దరం కలిసి పని చేసేవాళ్లం. అప్పుడే వాషింగ్‌మెషిన్ కొన్నారు. తర్వాత పనిమనిషి కుదిరింది. అన్ని పనులు చేస్తూంది. నేను ఆఫీసు నుంచి వస్తూ కూరలు తెచ్చుకుంటాను. ఉండేది ఇద్దరమే... దాంతో ఈయనకి తీరిక ఎక్కువై స్నేహాలు, షికార్లు ఎక్కువయ్యాయి.''

''వాడితో పాటు నువ్వు వెళ్లవచ్చుగా... ఉండేది ఇద్దరే కదా!''

''మొదట్లో నేను ఉత్సాహంగా పిక్నిక్ అంటే బయలుదేరేదాన్ని. పొద్దున్నే ఏ మైసూరు గార్డెన్స్‌కో వెళ్లడం సాయంత్రం దాకా కబుర్లు చెప్పుకుంటూ తిరగడం, వీళ్ల ఫ్రెండ్స్ కొంతమందికి పిల్లలు ఉన్నారు. వాళ్లు ఆడుకుంటుంటే దెబ్బలాడుకుంటుంటే అదో వినోదంలా చూడటం. ఆ రాత్రి అలిసిపోయి ఇంటికి తిరిగి రావడం. మళ్లీ



మర్నాడు
పొద్దున్నే లేచి
ఆఫీసుకు వెళ్లాలంటే
ఎంత అలసటగా ఉంటుంది?

ఇంత డిస్టర్బెన్స్‌ను ఆయన చాలా ఎంజాయ్ చేశాం కదూ అనడం... ఈ బాధలన్నీ భరించ లేక నేను వెళ్లడం మానుకున్నాను.

చిన్న పిల్లలా ఆమె చెబుతుంటే మాలతికి నవ్వొచ్చింది.

''మరి...వాడు అవన్నీ మానుకోలేదా...''

''అయ్యో ... మీ తమ్ముడా! ఆ స్నేహితులు ఆయన పాలిట దేవతలు. వేళగాని వేళ వాళ్లని తీసుకువచ్చి టిఫిన్ పెట్టు, అన్నం పెట్టు అంటారు. కొత్తలో ఎవరైనా వస్తారని తెలిస్తే ఏదో ఒక స్వీటు కూడా చేసి పెట్టేదాన్ని. కేవలం తన స్నేహితులకు ఇచ్చే ఇంపార్టెన్స్ నాకివ్వడం లేదని తెలిశాక నాకు ఉత్సాహం చచ్చిపోయింది. మొన్నటికి మొన్న పొద్దున్న ఆఫీసుకు టైమైపోతోంది, పిండి కలిపి పెట్టాను కాస్త చపాతీలు ఒత్తేయండి నేను వచ్చి కాలుస్తాను అంటే నాకెక్కడ టైముంది? షేవ్ చేసుకుని స్నానం చేయాలన్న పెద్ద మనిషి పనిమనిషి చెబుతున్న కష్టాలన్నీ విని ఆమె అత్తగారిని బావగారిని తిడుతున్నారు.

''అదేమని అడిగితే మా ఇద్దరి మధ్యా ఘర్షణ తప్ప వేరే ప్రయోజనం ఉండదు. ఇవన్నీ పెద్ద సమస్యలు కావు. కానీ మనసును చికాకు పెట్టి మరో ఆలోచన లేకుండా చేస్తాయి.''

''ఈ సమస్యలను విడాకులు తీసుకోకుండా నువ్వు పరిష్కరించలేవా?''

''ఎలా? చాలాసార్లు ఆలోచించాను. ప్రయోజనం లేదు.''

''నీ ఆనందాన్ని నువ్వు చూసుకొని...''

''సంధ్య పెదాలపై నవ్వు వెలిసింది.'' అదే నేను చెప్పేది విడిపోయి...

''విడిపోకుండా చూసుకోలేవా?''

**ఈరంకి ప్రమీలారాణి**

''అదెలా...?''

''ఉదయ్ గురించి ఆలోచించకుండా...''

సంధ్యకి వదినగారేం చెబుతుందో అర్థం కాలేదు.

''సలహా చెప్పడం తేలిక. ఆచరించడం కష్టం అనుకుంటున్నావ్ కదూ.''

సంధ్య ఏదో అనబోయేంతలో ఫోన్ మ్రోగింది. సంధ్య తీసి

''హలో..ఓ అన్నయ్యగారు మీరా ఆ... వచ్చారు... మాట్లాడండి'' అంటూ మాలతికి ఫోన్ ఇచ్చింది.

''ఆ...ఆ... క్షేమంగానే చేరాను. పిల్లలు, మీరు జాగ్రత్త నేను వచ్చేస్తాను'' అంటూ ఫోన్ పెట్టేసింది మాలతి.

''చూడండి అన్నయ్యగారికి మీరంటే ఎంత శ్రద్ధో మీ గురించి రెండుసార్లు ఫోన్ చేశారు'' అంది సంధ్య.

మాలతికి నవ్వొచ్చింది ''నన్నూ మీ అన్నయ్యగారిని చూస్తే నీకేమనిపిస్తుంది సంధ్య.''

''ఆదర్శ దాంపత్యం అంటే ఇదే అనిపిస్తుంది.''

ఈ ఆదర్శ దాంపత్యం వెనుక ఏం సంఘర్షణ, ఆందోళన, కొంత త్యాగం లేవంటావా?''

''అంటే...మీ ఇద్దరి మధ్యా కూడా ఘర్షణలు జరిగేవా?'' ''ఏం ఎందుకు జరగవ్? కేవలం 100 రూపాయలు పెట్టి కొన్న కాటన్ చీర కట్టు

కోవడానికీ, దాన్ని తొంగదీయడానికే మనకి టైం పడుతుందే... అలాంటిది రక్తమాంసాలు, భావోద్రేకాలు అన్నీ ఉన్న మనిషి అందులో మగవాడు మన మాట పెళ్లి కాగానే ఎలా వింటాడు సంధ్యా?''


## కలిసొస్తుందా?

**తనూజా చంద్ర కొత్త చిత్రంలో సైకో పాత్ర పోషిస్తున్న నటుడు ఆర్యన్ వైద్ చాలా ఆశతో ఉన్నాడు. 'ఫిల్మ్ స్టార్' అని పేరు పెట్టిన ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 'ఈ చిత్రంలో తన పాత్ర చాలా ఎక్సయిటింగ్‌గా ఉంటుంది. సైకిక్‌గా అనుక్షణం భార్యని వేధించే పాత్రలో నటించడానికి నేను సాహసం చేశాను. ఈ చిత్రంలో నా పాత్రని చాలా బాగా తీర్చిదిద్దుతున్నాడు దర్శకుడు తనూజా చంద్రా' అని చెబుతున్న ఆర్యన్‌కి జంటగా అందాలభామ మహిమా చౌదరి, ప్రియాంశు చటర్జీ, వసుంధరాదాస్ తదితరులు వివిధ పాత్రల్లో నటిస్తున్నారు. మహిమాతో పాటు, కెరీర్‌లో బ్రేక్ కోసం చూస్తున్న ఆర్యన్‌కి కూడా ఈ చిత్రం ప్లస్ పాయింట్ అవుతుందేమో చూడాల్సిందే.**

''నాకు అర్థం కావడం లేదు''

''ఇలా చెప్తే నీకు అర్థం కాదు. నీకు ఉదయ్‌కి జరిగే ఘర్షణలు మీ ఇంటి దాకానే పరిమితం. ఇది కొంత నయం. కానీ మా పెళ్లయిన కొత్తలో మా ఇద్దరితో పాటు మా అత్తగారు, ఆడపడుచు మాతోనే ఉండేవారు. అసలు మేముండే చిన్న ఊరు నుండి హైదరాబాద్ నగరానికి కాపురం పంపించడానికి మా అమ్మ చాలా భయపడింది. 'పోనీలే మీ అత్తగారు పెద్దవారు నీకు కొంత పెద్దదిక్కుగా ఉంటారు' అని ధైర్యం తెచ్చుకుంది. అత్తగారంటే ముందు తరం మనిషి. డిగ్రీ పాసయిన మా ఆడపడుచుతో బాగా స్నేహంగా ఉండవచ్చు అనుకునేదాన్ని. కానీ కొన్ని విషయాల్లో మా అత్తగారే నయమనిపించేవారు. ఆసక్తిగా, ఉత్సాహంగా, భయంగా, ఆశగా నా కొత్తకాపురం ప్రారంభమైంది. విశాలమైన గదులు, పెద్దకిటికీలు, గుమ్మాలు చుట్టూ పెరడుతో మా అత్తవారిల్లు బాగుండేది. ఈయన ఉదయం 9 గంటలకి బాంక్ అంటూ వెడితే రాత్రి 8 గంటలకు గానీ ఇంటికి వచ్చే వారు కాదు. అదేమంటే ఫ్రెండ్స్‌తో కాలక్షేపం అనేవారు. ఆ ఫ్రెండ్స్ అంటే పేకాట అని అర్థం తర్వాత తెలిసింది.

పగలంతా ఆడవాళ్లం మేం ముగ్గురమే కదా అనుకునే దాన్ని. కానీ ఆ వీధిలో వాళ్లంతా మా అత్తగారి దగ్గర ఏదో ఒక సహాయమో, సలహాయో కావాలని వచ్చే వారు. వీళ్లకి బంధువులు తక్కువ లేరు. వీళ్లందరితో ఆ ఇల్లు జాతరలాగ ఉండేది. మా పుట్టింట్లో మా అమ్మ, చెల్లి, నేను, మా వదిన మంచి ఫ్రెండ్స్‌లా ఉండేవాళ్లం. ఇక్కడ మా ఆడపడుచుతో అలాగే ఉండవచ్చు అనుకొని అమాయకంగా నా అభిరుచులు, అలవాట్లు అన్నీ చెప్పేశాను. ఒకరోజు టీవీలో ఏదో సినిమా వస్తోంది. అందులో జయమాలిని డాన్సు వస్తోంది. డాన్స్ నిజంగా బాగుంది. ఆ మాటే నేను నాతో పాటు సినిమా



చూస్తున్న మా ఆడపడుచుతో అన్నాను. తను నా వైపు అదోలా చూసింది. తర్వాత మేమందరం కలిసి భోజనం చేస్తూంటే ''వదినకి సినిమాల్లో క్లబ్ డాన్సులంటే చాలా ఇష్టం'' అంది. ఈయన, మా అత్తగారు నన్ను అదోలా చూశారు. నాకు చచ్చే సిగ్గేసింది కృష్ణశాస్త్రిగారి కవిత, గాలిబ్ కవిత్వం దాదాపుకంఠస్థం చేసిన నా టేస్టును అంత చౌకబారుతనంగా తీసుకున్నందుకు'' అప్పట్నుండి ఏం మాట్లాడాలన్నా జాగ్రత్తగా ఉండేదాన్ని. కొత్త తీరిపోవడంతో మా అత్తగారికి నాలో లోపాలు బయటపడసాగాయి. బంధువుల మాటలు పట్టుకొని నన్ను, మా వాళ్లని ఏదో ఒకటి అంటూండేవారు. మనసు మరీ బాధపడిన రోజు ఈయనకి చెప్పేదాన్ని. ఆయన ఓదార్చకపోగా మా అమ్మ, చెల్లి చాలా మంచి వాళ్లు అనేవారు.' ఒకటి, రెండుసార్లు ఊరుకున్నా తర్వాత నేనూ మా అత్తగారికి సమాధానం చెప్పడం మొదలుపెట్టాను. దాంతో గొడవలు మొదలయ్యాయి. ఒకరోజు చాలా పెద్దగొడవే జరిగింది. నేను బాధ తట్టుకోలేక ఆ రాత్రి ఈయనతో చెప్పాను.

''మా అమ్మ, చెల్లి ఊళ్లోనూ, బంధువర్గంలోనూ ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారో చూశావుగా! కేవలం నీ దగ్గరే వాళ్లు చెడ్డవాళ్లు అయ్యారా? అయినా ఎంతసేపు వాళ్లగురించి చెడుచెప్పడం తప్పితే నీకు వేరే పనిలేదా? కాస్త వాళ్ల గురించి ఆలోచించడం మానేస్తే ఎంతో నేర్చుకోవచ్చు'' అన్నారు.

''నిజమే. నా మీద కోపంతో అన్నా ఎంత మంచి మాట అన్నారు. వీళ్ల ముగ్గురి గురించి ఆలోచించడం మానేస్తే నిజంగా బాగుపడవచ్చును. ఈయన ఇంటికి ఎందుకు దూరంగా తిరుగుతారో కూడా అర్థం అయింది. ఒకటి మంచి కాలక్షేపం లేక. రెండు ఇటువంటి మాటలు వినడం ఇష్టం లేక. ఈ సత్యం తెలిశాక నాలో ఒక మానసికమైన మార్పు కలగడం మొదలుపెట్టింది. అసలు నేను దేని గురించి బాధపడుతున్నాను? ఇటీవలి కాలం వరకు పరిచయం లేని ఈ ముగ్గురు వ్యక్తులు నన్ను ప్రేమించడం లేదని ఎందుకు బాధపడాలి? ఈ బాధ ఎక్కువైతే కలిగేది డిప్రెషన్. ఉహూ... చిన్నప్పటి నుండి వీళ్లు నాకు తెలుసా? వీళ్లు ప్రేమిస్తేనే నేను పెరిగి పెద్దదాన్ని అయ్యానా? ఇంకెందుకీ బాధ?

ప్రకృతి, పువ్వులు, పిట్టలు, పసిపిల్లలు, పాటలు, సాహిత్యం, సంగీతం ఇన్ని ఉండగా కేవలం

ముగ్గురు వ్యక్తుల చుట్టూ ఒక వృత్తాన్ని గీసుకుని దానికే పరిమితమైన నా ఆలోచన ఎంత చెడ్డది? నాకు ఏ విధంగానూ సంతోషాన్ని, సంతృప్తిని ఇవ్వలేని ఈ మనుషులకి నన్ను బాధ పెట్టే అధికారం మాత్రం ఎందుకివ్వాలి? ఆ రోజు నుంచి నన్ను వాళ్లు ఏమన్నా పట్టించుకోవడం మానేశాను. నాకు అప్పజెప్పిన పనులు చేయడం, మిగతా టైము మరిచిపోయిన నా హాబీలను గుర్తు చేసుకొని కాలక్షేపం చెయ్యడం. నాలో మార్పును ఎవరూ ముందు గుర్తించలేదు. నేను చదివే సాహిత్యం, నేను పెంచే మొక్కలు, ఎవరైనా వాళ్ల ఫ్రెండ్స్‌గానీ, కొలీగ్స్ గానీ వాళ్లతో నేను మాట్లాడే తీరు ఈయనకి నాపై ఆశ్చర్యాన్ని, ఇష్టాన్ని కలిగించేవి. నేను వాళ్లని ఎప్పుడైతే విమర్శించడం మానేశానో వాళ్లు నా గురించి పట్టించుకోవడం మానేశారు. ఇంతలో మా ఆడపడుచుకు పెళ్లి కుదిరింది. నేను ఉత్సాహంగా పెళ్లిపనులన్నీ మీద వేసుకొని బాధ్యతగా చేశాను. ఇద్దరం చిన్నవాళ్లమైనా పెళ్లి బాగా చేశామని చుట్టాలందరూ పొగుడుతుంటే మా అత్తగారు సన్నగా ''వెర్రి పిల్ల, తండ్రిలేనిది. పెళ్లి పనులన్నీ ఒక్క చేతి మీద చేసుకుంది'' అన్నారు. ఆ మాట విని నేను నిర్ఘాంతపోయాను. ఏదో పని మీద ఆ గదిలోకి వచ్చిన ఆయన ఈ మాటలు విన్నారు. ఇన్నాళ్లుగా నా ఆవేదన ఏమిటో ఆయనకి ఒక్క ముక్కలో అర్థం అయింది.

సంధ్య ఏదో అనబోయేంతలో ఉదయ్ వచ్చాడు హడావిడిగా. ''అక్కా నువ్వా ఎప్పుడొచ్చావ్?'' ఆశ్చర్యపోయాడు.

''పొద్దున్నే వచ్చాను. 10 గంటల బస్సుకి వెడదామనుకుంటున్నాను.''

''అదేమిటి... ఇంత తొందరగానా...''

''మిమ్మల్నిద్దర్నీ చూడాలన్పించి వచ్చాను.''

''సరే నీ ఇష్టం... సంధ్యా మా ఫ్రెండ్స్ ఇద్దర్నీ భోజనానికి పిలుస్తున్నాను'' సంధ్య మాట్లాడలేదు.

''ఏమిటి ఉదయ్... ఎప్పుడు ఫోన్ చేసినా ఇంట్లో ఉండవ్? నువ్వు నీ స్నేహాలు. ఇప్పటికిప్పుడు వంట చేయమంటే సంధ్య ఎలా చేస్తుంది. పైగా నన్ను బస్సు ఎక్కించాలి.'' ఉదయ్ ఏమనుకున్నాడో మాట్లాడలేదు. వాళ్ల ఫ్రెండ్స్ ఇద్దరికీ ఫోన్ చేసి ఇంటికి చుట్టాలు వచ్చారు రావద్దని ఫోన్ చేశాడు.

బస్ స్టేషన్లో ఉదయ్ తన కోసం పళ్లు తీసుకురావడానికి వెళ్లినప్పుడు సంధ్యతో అంది మాలతి.

''సంధ్యా చూశావుగా నీ మనసు గ్రహించాలి. నీ మనసుకు తగ్గట్టు ప్రవర్తించాలి అంటే అదరూ మన నుండి దూరంగా పారిపోతారు. నాకు బెంగుళూరు అంత బాగా తెలీదని తెలుసు. అయినా మీ అన్నయ్యగారికి ఒక్క మాట చెప్పకుండా ఆయనే ఫోన్ చేసేట్టు చేసుకున్నాను. ఇది గర్వంతో చెప్పడం లేదు. మనం ఒక పరీక్ష అంటే ఫస్ట్‌మార్క్ కోసం ప్రయత్నిస్తాం. ఉద్యోగం ఇంటర్వ్యూ అంటే అందుకు సంబంధించి ప్రతి చిన్న విషయాన్ని గుర్తు పెట్టుకుంటాం. పెళ్లి అనేది ఏమాత్రం నచ్చకపోయినా అవతలి మనిషిని ద్వేషిస్తాం. ఆర్థికంగా బాగా ఉంటే విడాకుల గురించి ఆలోచిస్తాం. భర్త పరమ దుర్మార్గుడైతే తప్పక విడాకులు తీసుకోవలసిందే. కాస్త అటూ ఇటూ ఉన్న మా ఉదయ్ లాంటి వాడిని ఎందుకు సరిదిద్దుకోకూడదు.''

''కానీ... మనలో ఉండే ప్రేమ వాళ్లలో కనపడదు...'' అంది సంధ్య.

''అవును... అందుకే స్త్రీలను నదులతో పోలుస్తారు.

నదులన్నీ సముద్రంలో కలిసినట్టుగా స్త్రీ పురుషుడిలో కలిసిపోయి ఒక భాగంగా ఉండాలనుకుంటుంది. అప్పుడు ఆ నదికి అస్తిత్వం ఉండదు. కానీ సముద్రం ఇంత స్వచ్ఛమైన నదీజలాలను కలుపుకుని కూడా తన స్వభావ సిద్ధమైన లవణీయతను కోల్పోదు. పురుషుడు కూడా అంతే ... స్త్రీపై ప్రేమ ఉన్నా అది ఎప్పుడో గాని ప్రదర్శించడు.

సముద్రం తిరిగి మనకు ఎన్నో ఇస్తుంది స్వచ్ఛమైన నీటిని తప్ప. అలాగే పురుషుడు తిరిగి మనకు రక్షణ, సమాజంలో గౌరవం ఇవ్వగలడు. మనం ఇచ్చే లాంటి ప్రేమ తప్ప. అలా అని నువ్వు వాడిని వదిలి బ్రతకగలవా? నిజంగా వాడిని నువ్వు అంతగా విడిచి పెట్టాలంటే మా తమ్ముడు నిజంగా దుర్మార్గుడైతే నేనే నీ తరపున లాయర్‌తో మాట్లాడి విడాకులిప్పిస్తాను. సరేనా...

నువ్వు పరీక్షకు వెడితే ఫస్ట్ మార్క్‌తో తిరిగి వచ్చే దానివని చెప్పిన గుర్తు. ఈ పరీక్షలో నువ్వు డిస్టింక్షన్ తెచ్చుకోవాలని నా కోరిక.''

''అక్కా టైమయ్యింది బస్సెక్కు'' అంటూ వచ్చాడు. అతని చేతిలో పళ్లు, అక్కగారి కోసం మేగ్జైన్స్ ఉన్నాయి. అవన్నీ అక్కగారికి ఇచ్చాడు. ''ఇవి నీకు'' అంటూ సంధ్యకి పసుపురంగు గులాబీలు, యాపిల్స్ ఇచ్చాడు.

అది గమనించి మాలతి సంధ్యని చూసి నవ్వింది. బస్సు ఎక్కిన తర్వాత ''నేను చెప్పింది గుర్తుందిగా?'' అంటూ చెయ్యి ఊపింది మాలతి.

బస్ రివర్స్ చేసుకొని ప్రయాణం ఆరంభించింది. అక్కగారు బస్సు ఎక్కిందన్న ధైర్యంతో సంధ్య నడుం చుట్టూ చెయ్యి వేసి బయటికి తీసుకు వెడుతున్నాడు ఉదయ్. అది చూసి నవ్వుకుంది మాలతి.

'సారీ మిస్టర్ శ్రీధర్ ఒక కాపురం నిలపడం కోసం మీకున్న చిన్న అలవాటును కాస్త పెద్దది చేయాల్సి వచ్చింది' అనుకుంది మాలతి.

✪

## కనులపంట

**హృతిక్‌రోషన్ మొన్నామధ్య వచ్చిన ఫ్లాప్‌లతో ఢీలాపడిపోయినా 'మై ప్రేమ్‌కీ దీవానీహూ' చిత్రం కొంచెం అతనికి ఆక్సిజన్ ఇచ్చినట్టయింది. తాజాగా అతను నటించిన 'కోయీ మిల్ గయా' అతని కెరీర్‌లో కలికితురాయి అవుతుందని అతని తండ్రి రాకేష్ రోషన్ అంటున్నాడు. ఈ చిత్రంలో హృతిక్‌కి జంటగా ప్రీతీ జింతా నటిస్తోంది. హృతిక్ పెర్ఫార్మెన్స్‌కి ప్రీతీ జింతా గ్లామర్ తోడైతే ఎలా ఉంటుందో ఈ చిత్రం చూస్తే గానీ తెలియదు.**

